# దేశ సరిహద్దు కంచెలు త్రివిధ సాయుధ దళాలు

## (07 డిసెంబర్ "సాయుధ దళాల పతాక దినోత్సవం" సందర్భంగా)

భారత త్రివర్ణ పతాకం రెపరెపలాడటానికి త్రివిధ దళాలైన ఇండియన్ ఆర్మీ సైనికులు(సోల్జర్స్), నావికాదళ నావికులు (సెయిలర్స్), వైమానిక దళ ఏయిర్‌మెన్ త్యాగాల పునాదులు ఊపిరులూదుతున్నాయి. మన త్రివిధ దళాలకు చెందిన సాయుధ బలగాల అంకితభావం, నిబద్ధత, విధి నిర్వహణ, దేశభక్తి, క్రమశిక్షణ, ప్రాణాలకు తెగించి పోరాడటం, ధైర్య శౌర్య పరాక్రమాలను గుర్తు చేసుకుంటూ వారి శ్రేయస్సు, సంక్షేమాలను కోరుకుంటూ దేశవ్యాప్తంగా 07 డిసెంబర్ రోజున పౌర సమాజం "సాయుధ దళాల పతాక దినోత్సవాలు" నిర్వహించుకుంటూ అమర వీరుల కుటుంబాలకు సానుభూతి, సాయుధ దళాల సంక్షేమ నిధికి విరాళాల రూపంలో చేయూత అందిస్తూ భక్తితో కార్యక్రమాలు నిర్వహించడం 1949 నుంచి కొనసాగుతున్నది.

### సాయుధ దళాల సంక్షేమ నిధికి ఉదారంగా విరాళాల సేకరణ:

దేశం కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల కుటుంబాలకు, వారి పిల్లలకు విద్య అందించడం, గాయపడిన లేదా అంగవైకల్యం పొందిన సైనికుల పునరావాసం, మాజీ సైనికుల సేవలను గుర్తించడం, భర్తలను కోల్పోయిన వీర నారీమణులకు చెందే విధంగా స్థానిక సైనిక బోర్డుల నేతృత్వంలో స్టాంపులు, పతాకాలను పంచుతూ సంక్షేమ నిధులను సేకరించడం ఆనవాయితీగా మారింది. దేశవ్యాప్తంగా విస్తరించిన కేంద్ర ప్రభుత్వ సైనిక బోర్డులు, 32 రాష్ట్ర సైనిక బోర్డులు, 392 జిల్లా సైనిక బోర్డుల సహకారంతో పతాక దినోత్సవం ఘనంగా నిర్వహించబడుతుంది.

దేశ భద్రతే ఊపిరిగా, దేశ సమగ్రతను కాపాడటానికి ప్రాణాలకు తెగించి పోరాడటం, దేశ సరిహద్దు కంచెలుగా అనుక్షణం విధులను నిబద్ధతతో నిర్వహించడం లాంటి సద్గుణాలు మనందరికీ నిత్య ప్రేరణలు అవుతున్నాయి. సాయుధ పతాక దినోత్సవ వేడుకల్లో ఎరుపు(ఆర్మీ), ముదురు నీలం(నావీ), ఆకాశ నీలం(ఏయిర్‌ఫోర్స్)తో కూడిన జెండాలు, కార్లకు స్టిక్కర్లు, బ్యాడ్జీలు, స్టిక్కర్లు లాంటివి పంచుతూ యువత సంక్షేమ నిధికి విరాళాలు సేకరిస్తుంటారు.

పతాక దినోత్సవ వేదికగా ఆర్మీ, నావీ, ఏయిర్‌ఫోర్స్ విభాగాల సిబ్బంది సేవలను కొనియాడుతూ, మనసు నిండా కృతజ్ఞతలను తెలియజేస్తూ, వారి త్యాగమయ జీవితాలను ఆదర్శంగా తీసుకుంటూ భరత మాత సేవలో పునీతులం అవుదాం. వీర సైనికుల సాహసాలు, పోరాట పటిమ, శత్రువుల గుండెల్ని చీల్చగల తెగువ కొనియాడదగినవి. ఇలాంటి సాయుధ దళాల సంక్షేమ నిధికి ఉదారంగా వికాసాలు అందజేస్తూ, అమరవీరుల కుటుంబ సభ్యులను కలిసి మన సంఘీభావాన్ని తెలియజేద్దాం. త్రివిధ దళాల అమూల్య సేవలను కొనియాడుదాం.

- డా॥బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# పోలీస్ శాఖకు వెన్నుముక హోంగార్డులే.. సీపీ రాజశేఖర్ బాబు



అమరావతి, డిసెంబర్ 6: విధి నిర్వహణలో అంకితభావం, నిజాయితీ, చిత్తశుద్ధితో బాధ్యతలు నిర్వహిస్తున్న హోంగార్డులందరికీ మార్గదర్శకంగా నిలుస్తున్నారని ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర్ బాబు పేర్కొన్నారు. పోలీసు శాఖకు వెన్నెముకగా నిలుస్తున్న హోంగార్డులు, పోలీసులతో సమాంతరంగా సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. హోంగార్డుల 62వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా విజయవాడలోని సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ లో శుక్రవారం నిర్వహించిన వేడుకలకు ముఖ్యఅతిథిగా కమిషనర్ ఎస్వీ రాజశేఖర్ బాబు హాజరయ్యారు. లయబద్ధంగా చక్కటి పరేడ్ నిర్వహించిన హోంగార్డులు ఇతర అధికారులు గౌరవ వందనాన్ని సమర్పించారు.

ఈసందర్భంగా సీపీ రాజశేఖర్ బాబు మాట్లాడుతూ? హోంగార్డులందరికీ శుభాకాంక్షలు తెలిపి, వారు అందిస్తున్న ఉత్తమ సేవలను ప్రశంసించారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం సమాజంలో కొంతమంది పోలీసులకు సహాయంగా ఉండేందుకు ఈ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 998మంది హోంగార్డులు ఉన్నారని చెప్పిన ఆయన, వీరంతా శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, క్రైమ్ నియంత్రణ, సీఐడీ, టాస్క్ ఫోర్స్, పోలీస్ అంతర్గత భద్రత, పోలీస్ వాహనాల డ్రైవర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, కేంద్ర ప్రభుత్వ సంస్థల భద్రత, అనేక టెక్నికల్ క్యాటగిరిలో పనిచేస్తున్నట్లు తెలిపారు. మరి ముఖ్యంగా హోంగార్డులు అగ్ని ప్రమాదాలు, వరదలు, కోవిడ్ వంటి అత్యవసర విపత్కర పరిస్థితిలో బాధ్యతగా విధులు నిర్వహించడం, మత సామరస్యాన్ని కాపాడడం, ఆర్థిక, సామాజిక, సంక్షేమ కార్యక్రమాల్లో పంచుకోవడం జరిగిందన్నారు.

రాజధానికి కేంద్ర బిందువుగా ఉన్న విజయవాడలో వీఐపీలు, వీవీఐపీలు బందోబస్తు, దసరా, మేరీ మాత, భవాని దీక్షల వంటి ఉత్సవాల్లో సమర్థవంతంగా బందోబస్తు నిర్వహిస్తున్నారని చెప్పారు. హోంగార్డులు, లాండ్ ఆర్డర్, ట్రాఫిక్, కమాండ్ కంట్రోల్, క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్, పోలీస్ బ్యాండ్, పోలీస్ హాస్పిటల్ వంటి వివిధ విభాగాల్లో పోలీసులతో సమానంగా సేవలు అందిస్తున్నట్లు ప్రశంసించారు. అనంతరం ఈ ఏడాది పదవీ విరమణ చేస్తున్న హోంగార్డులకు శాలువాలు కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో హోంగార్డు కమాండెంట్ టి.ఆనంద్, డీఎస్పీ కేవీఎన్ఎన్ వరవేశ్వరరావు, హోంగార్డ్ ఆర్ఐ సుధాకర్ రెడ్డి, డీసీపీలు గౌతమి శాలిని, ఏబీటీఎస్ ఉషారాణి, కృష్ణమూర్తి నాయుడు, ఎస్ వి డి ప్రసాద్ తో పాటు హోంగార్డులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధిలో మహారాష్ట్రను మరింత ముందుకు తీసుకెళ్లడంలో కేంద్రం భరోసా

న్యూఢిల్లీ, డిసెంబర్ 6:మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన శ్రీ దేవేంద్ర ఫడ్నవీస్ కు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. ఉప ముఖ్యమంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన శ్రీ ఏక్‌నాథ్ షిండే, శ్రీ అజిత్ పవార్ కు కూడా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. మహారాష్ట్రలో అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్రం నుంచి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని శ్రీ మోదీ హామీ ఇచ్చారు.

"మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన శ్రీ దేవేంద్ర ఫడ్నవీస్ జీకి శుభాకాంక్షలు.

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన శ్రీ ఏక్ నాథ్ షిండే జీ, శ్రీ అజిత్ పవార్ జీకి శుభాకాంక్షలు.

అనుభవం, చైతన్యం కలగలసిన బృందమిది. ఈ బృందం సమష్టి కృషి వల్లే మహాయుతికి అనుకూలంగా మహారాష్ట్ర ప్రజలు చరిత్రాత్మకమైన తీర్పునిచ్చారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి, సుపరిపాలన అందించడానికి ఈ బృందం చేయగలిగినంతా చేస్తుంది.

మహారాష్ట్రలో అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్రం నుంచి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇస్తున్నాను'' అని సామాజిక మాధ్యమం ఎక్స్ లో చేసిన ఓ పోస్టులో ప్రధానమంత్రి పేర్కొన్నారు.

# ఇరుదేశాల మధ్య జరిగే ఉన్నతస్థాయి సమావేశాల పరంపరకు నిదర్శనంగా నిలిచిన భేటీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 6:భారత పర్యటన సందర్భంగా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈరోజు న్యూఢిల్లీలో ఇరువురికీ స్వాగతం పలికారు. మార్చ్ 2024లో భూటాన్ అధికారిక పర్యటన సందర్భంగా నేపాల్ ప్రభుత్వం, ప్రజలు తనకు అపూర్వ ఆతిథ్యాన్ని అందించారని ప్రధానమంత్రి గుర్తుచేసుకున్నారు.

అభివృద్ధి దిశగా పరస్పర సహకారం, పర్యావరణ హిత ఇంధన భాగస్వామ్యం, వాణిజ్యం, పెట్టుబడులు, అంతరిక్షం, నూతన సాంకేతికత వంటి రంగాల్లో సహకారం, ఇరుదేశాల ప్రజల మధ్య గల స్నేహపూర్వక సంబంధాలు సహా, రెండు దేశాల మధ్య నెలకొన్న అద్వితీయ ద్వైపాక్షిక సంబంధాల పట్ల ప్రధానమంత్రి, భూటాన్ రాజు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విలక్షణ భాగస్వామ్యాన్ని అన్ని రంగాల్లో బలోపేతం చేస్తామని ఇరువురు నేతలూ తమ నిబద్ధతను వెల్లడించారు.

భారత్-భూటాన్ దేశాల మధ్య ఆర్థిక అనుసంధాన పురోగతిని సమీక్షించిన ఇరు దేశాల నేతలూ, 'గెలెఫూ మైండ్ ఫుల్ నెస్ సిటీ' పథకాన్ని గురించి చర్చించారు. భూటాన్ అభివృద్ధి వేగవంతం, భారత్ తో గల సరిహద్దుల వద్ద బంధాల బలోపేతం అన్న రెండు లక్ష్యాలతో రాజు జిగ్మే ఖేసర్ నామ్‌గ్యాల్ వాంగ్‌చుక్ నేతృత్వంలో ఈ వినూత్న పథకం రూపుదిద్దుకుంది.

భూటాన్ ఆర్థిక పురోగతి పట్ల భారత్ కట్టుబడి ఉందని ప్రధాన మంత్రి పునరుద్ఘాటించారు. భూటాన్ 13వ పంచవర్ష ప్రణాళిక నిమిత్తం భారత్ సహాయాన్ని రెండింతలు చేస్తున్నట్లు ఈ సందర్భంగా శ్రీ మోదీ ప్రకటించారు. సంతోషం, సౌభాగ్యం, ప్రగతి కోసం భూటాన్ దేశ ఆకాంక్షలకు మద్దతునందిస్తున్న భారత ప్రధానమంత్రి, ప్రజలకు ఈ సందర్భంగా నేపాల్ రాజు ధన్యవాదాలు తెలియజేశారు.

సమావేశం అనంతరం ప్రధానమంత్రి ఆధ్వర్యంలో భూటాన్ రాజు రాణి గౌరవార్థం విందు ఏర్పాటయ్యింది.

భారత్-భూటాన్ దేశాల మధ్య చిరకాలంగా నెలకొన్న పరస్పర విశ్వాసం, సహకారం, లోతైన అవగాహనకు అద్దం పట్టే రీతిలో, ఇరుదేశాల మధ్య జరిగే ఉన్నతస్థాయి సమావేశాల పరంపరకు నేటి భేటీ నిదర్శనంగా నిలిచింది.

## కేంద్ర మంత్రి శ్రీ గజేంద్ర సింగ్ షెఖావత్ రాసిన వ్యాసాన్ని ప్రజలతో పంచుకున్న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 6:కేంద్ర మంత్రి శ్రీ గజేంద్ర సింగ్ షెఖావత్ ఒక జాతీయ దినపత్రికకు రాసిన వ్యాసాన్ని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు ప్రజలతో పంచుకున్నారు.

రాజ్యాంగ ప్రాముఖ్యతను చాటిచెప్పడంతోపాటు ఈ వ్యాసం భారతదేశ సాంస్కృతిక, ఆధ్యాత్మిక, చరిత్రాత్మక వారసత్వాల్లోని భిన్నత్వాన్ని కొనియాడుతోందని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ప్రధాని పొందుపరచిన ఒక సందేశంలో ఇలా పేర్కొన్నారు:

"భారత రాజ్యాంగం ఒక చట్టపరమైన పత్రానికన్నా ఏవిధంగా గొప్పదో కేంద్ర మంత్రి శ్రీ ఏణబబతీనీటప్రజూబీతీ ప్రముఖంగా చాటిచెప్పారు. ఆయన వ్యాసం భారతదేశ వైవిధ్యభరిత సాంస్కృతిక, ఆధ్యాత్మిక, చరిత్రాత్మక వారసత్వాన్ని కీర్తిస్తున్నది. దానిని మీరూ చదవగలరు".

## డీప్ టెక్నాలజీ సరికొత్త ఆవిష్కరణ.. చంద్రబాబు

అమరావతి, డిసెంబర్ 6: ప్రస్తుతం డీప్ టెక్నాలజీ సరికొత్త ఆవిష్కరణ అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు విశాఖపట్నంలో నేషనల్ డీప్ టెక్ కాంక్లేవ్ ప్రారంభమైంది. ఈ సదస్సును సీఎం చంద్రబాబు ప్రారంభించారు. పారిశ్రామిక రంగాల్లో అత్యాధునిక మార్పుపై ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేశారు. ఈ ఎగ్జిబిషన్ ను సీఎం సందర్శించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సత్యకుమార్, డోలా వీరాంజనేయులు, కొల్లు రవీంద్ర, హోంమంత్రి అనిత, కొండపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

అంతకుముందు సీఎం చంద్రబాబు నాయుడు విశాఖ ఎన్టీఆర్ భవన్ ప్రజలను కలిశారు. వినతులను స్వీకరించారు.

## సీఎం నియంతృత్వ పాలన చూసి నివ్వెర పోతున్న అంబేద్కర్ - హరీశ్ రావు

హైదరాబాద్, డిసెంబర్ 6:రేవంత్ నియంతృత్వ వైఖరిని చూసి హైదరాబాద్ నడిగడ్డ పై ఉన్న అంబేద్కర్ సైతం నివ్వెరపోతున్నారని అన్నారు బిఆర్ఎస్ నేత,మాజీ మంత్రి హరీశ్ రావు..కాగా, తమ పార్టీ ఎమ్మెల్యేలు, నేతల అరెస్టులకు నిరసనగా హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్ద ధర్నాకు బీఆర్ఎస్ పిలుపునిచ్చింది. దీంతో, ఆపార్టీ ఎమ్మెల్యేలు, కీలక నేతలను పోలీసులు హౌస్ అరెస్ట్ చేస్తున్నారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు. కవిత, తో పాటు ఇతర బిఆర్ఎస్ కీలక నేతలను కూడా గృహనిర్బంధం చేశారు.

ఈ నేపథ్యంలో తన నివాసం నుంచి హరీశ్ రావు ఎక్స్ వేదికగా స్పందించారు. ఇది నీ నిరంకుశ, నియంతృత్వ పాలనకు నిలువుటద్దమని సీఎం రేవంత్ పై మండిపడ్డారు. ఒకవైపు ప్రజాపాలన విజయోత్సవాలు అని ప్రచారం చేసుకుంటూ, మరోవైపు రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీని ప్రకటించావని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ అప్రజాస్వామిక విధానాలు, రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడుతున్న వైఖరిని చూసి హైదరాబాద్ నడిగడ్డ పై ఉన్న అంబేద్కర్ సైతం నివ్వెరపోతున్నాడని అన్నారు. అదుపులోకి తీసుకున్న మా పార్టీ నాయకులు, కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని చెప్పారు.

రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను ఎక్కడికక్కడ అరెస్టులు, నిర్బంధాలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని హరీశ్ అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించేందుకు వెళ్ళనివ్వకుండా ఈ నిర్బంధాలు ఎందుకని ప్రశ్నించారు.

# సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి.. కలెక్టర్



అమరావతి, డిసెంబర్ 6:జిల్లాలోని రైతులు తమ పొలాలకు సంబంధించిన పెండింగ్ లో ఉన్న సమస్యలను ఈ రెవెన్యూ సదస్సుల ద్వారా సద్వినియోగం చేసుకొని పరిష్కరించుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియ తెలిపారు. రెవెన్యూ సదస్సులు ప్రారంభోత్సవంలో భాగంగా శుక్రవారం జిల్లాలోని గడివేముల మండలం తిరుపాడు గ్రామంలో రెవెన్యూ సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు.

రెవెన్యూ అధికారులు, తహసీల్దార్, ఎంపీడీవో, గ్రామ వీఆర్వోలు, ప్రజలు పాల్గొన్నారు. గ్రామానికి సంబంధించిన పొలం సర్వేలో గత ప్రభుత్వం చేసిన తప్పులను కూడా ఈ కార్యక్రమంలో సరిదిద్దుకోవాలన్నారు. గ్రామానికి సంబంధించిన మ్యాప్ ను తీసుకొని పొలాలకు సంబంధించిన ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులను ఆన్ లైన్ లో నమోదు చేసి పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు.

# అంబేద్కర్ యువజనసంఘం ఆధ్వర్యంలో ఘనంగా 68వర్ధంతి వేడుకలు

### - ముఖ్యఅతిథిగా దామళ్ళ సత్యం

ఖమ్మం, డిసెంబర్ 6:(నేటినిజం ప్రతినిధి):అంబేద్కర్ యువజన సంఘం, ప్రజా,కుల సంఘాల ఆధ్వర్యంలో సింగరేణి మండలం



పేరేపల్లి గ్రామంలో ఘనంగా అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంబేద్కర్ యువజన సంఘం కమిటీ చైర్మన్ దామళ్ల సత్యం పాల్గొని పూలమాలతో ఘన నివాళులు అర్పించి, అనంతరం వారు మాట్లాడుతూ... ఈరోజు ప్రపంచానికి వెలుగు దూరమైన రోజు, ఈరోజు కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాలు దళితుల మధ్య చిచ్చుపెట్టి రిజర్వేషన్లకు ఎత్తివేయాలని ఆలోచనతో ఉన్నారు కాబట్టి దళితులు మేల్కొని రిజర్వేషన్లను రక్షించుకోవాలని ఈ సందర్భంగా సత్యం తెలిపారు. సూర్యచంద్రులు ఉన్నంతవరకు బాబా సాహెబ్ అంబేద్కర్ పేరు చిరస్థాయిగా నిలుస్తుందని ప్రతి ఒక్క యువత వారి స్ఫూర్తితో ముందుకు సాగాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు, కమిటీ సభ్యులు, దామళ్ళ రామారావు, దామళ్ళ వెంకన్న, పప్పుల ప్రవీణ్, పప్పుల శ్రీను, కొప్పుల రామకృష్ణ, కందుల ప్రసాద్, రావురి శ్రీను, మల్లెల నాగేశ్వరరావు, భానోత్ వీరభద్రు, రాయల శ్రీను, భానోత్ నెహ్రూ నాయక్, రాజయ్య, రాజు, స్కూల్ టీచర్స్, విద్యార్థులు, గ్రామ పెద్దలు, కుల పెద్దలు, మహిళలు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి ఘననివాళు అర్పించారు.

# అంబేద్కర్‌కు నీలం మధు నివాళి..



మెదక్, డిసెంబర్ 6:అంటరానితనాన్ని రూపుమాపి అన్నివర్గాల సమానత్వం కోసం జాతిని జాగృతం చేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మెదక్ కాంగ్రెస్ సీనియర్ నేత నీలం మధు ముదిరాజ్ అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని చిట్కుల్ లోని ఆయన నివాసంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ? సమాజంలో అసమానతలు తొలగించి, ప్రతి ఒక్కరికీ సమానత్వం, సౌభ్రాతృత్వం, రిజర్వేషన్లు అందించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. అన్నివర్గాల వారికి సమన్యాయం జరగాలనే తలంపుతో రాజ్యాంగాన్ని రూపొందించాడని తెలిపారు. సమాజంలో సామాజిక అసమానతలు రూపుమాపితేనే అభివృద్ధి పథంలో పయనిస్తామని నమ్మి ఆనాడే రాజ్యాంగంలో బడుగు వర్గాలకు ప్రాధాన్యతనిచ్చిన అంబేద్కర్ ఆశయ సాధనకు నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.







# చిన్న, మధ్య తరహా పరిశ్రమల పురోభివృద్ధికి భారత్-రష్యా సహకారం కీలకం

న్యూఢిల్లీ, డిసెంబర్ 6:మాస్కోలో ఏర్పాటైన 15వ 'వీటీబీ రష్యా కాలింగ్' పెట్టుబడుల సదస్సులో ప్రసంగించిన రష్యా అధ్యక్షుడు పుతిన్, ప్రధానమంత్రి మోదీ "ఇండియా ఫస్ట్" విధానం, "మేకిన్ ఇండియా" పథకాలను ప్రశంసించారు. అభివృద్ధికి అనుకూలమైన వాతావరణాన్ని కల్పించేందుకు భారత్ చేస్తున్న కృషిని ప్రస్తావిస్తూ, ఈ విధానాలే భారత్ అభివృద్ధికి దోహదపడుతున్నాయన్నారు.

ఉత్పత్తుల తయారీ వేగవంతం, విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు ఉద్దేశించిన "మేకిన్ ఇండియా" పథకం, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్ స్థానాన్ని బలోపేతం చేసిందన్నారు. ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో దేశం సాధించిన ఆర్థిక ప్రగతికి రష్యా అధ్యక్షుడి ప్రశంసలు అద్దం పట్టాయి. చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి దిశగా "అనుకూల వాతావరణం" కల్పిస్తున్న భారత ప్రభుత్వాన్ని పుతిన్ ప్రశంసించారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రభుత్వం అనేక ఆర్థిక పురోభివృద్ధి పథకాలను చేపడుతోందంటూ "మేకిన్ ఇండియా" పథకాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు.

రష్యా 'దిగుమతి ప్రత్యామ్నాయ పథకం', భారత్ 'మేకిన్ ఇండియా' పథకాల మధ్య పోలికలున్నాయని పుతిన్ అభిప్రాయపడ్డారు. భారత్ లో ఉత్పత్తుల తయారీకి రష్యా సిద్ధంగా ఉందని ప్రకటిస్తూ, పెట్టుబడులకు తగ్గ లాభాలు అందగలవన్న విశ్వాసం వ్యక్తం చేశారు. భారత ప్రభుత్వం దేశ ప్రయోజనాలకు పెద్దపీట వేస్తోందన్నారు.

"మేకిన్ ఇండియా- పేరిట ప్రధాని మోదీ ఇటువంటి పథకాన్నే అమలు చేస్తున్నారు. భారత్ లో ఉత్పత్తులను తయారు చేసేందుకు మేం సిద్ధం. ప్రధానమంత్రి నాయకత్వంలో భారత ప్రభుత్వం అనుసరిస్తున్న 'ఇండియా ఫస్ట్' విధానం వల్ల పరిశ్రమ అనుకూల వాతావరణం ఏర్పడింది. భారత్ లో పెట్టుబడులు లాభాలను అందిస్తాయని భావిస్తున్నాం" అని రష్యా అధ్యక్షుడు వెల్లడించారు. రష్యాకు చెందిన 'రాస్నెఫ్ట్' కంపెనీ భారతదేశంలో ఇటీవల 20 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టిందని రష్యా అధ్యక్షుడు వెల్లడించారు.

బ్రిక్స్ కూటమి ప్రాధాన్యం పెరుగుతున్న నేపథ్యంలో... చిన్న, మధ్యతరహా పరిశ్రమల పురోభివృద్ధి లక్ష్యంగా రష్యా చేపట్టిన 'దిగుమతుల ప్రత్యామ్నాయ పథకం' గురించి శ్రీ పుతిన్ తెలియజేశారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు సులభతర వాణిజ్యాన్ని కొనసాగించేందుకు బ్రిక్స్ సభ్య దేశాలూ, ఆసక్తిగల ఇతర దేశాల మధ్య శీఘ్రతర వివాద పరిష్కార వ్యవస్థ కీలకమన్నారు.

మార్కెట్ నుంచి వైదొలిగిన పశ్చిమ దేశాల బ్రాండెడ్ ఉత్పత్తుల స్థానంలో చోటు దక్కించుకుంటున్న రష్యా నూతన ఉత్పత్తుల గురించి మాట్లాడుతూ... వినియోగదారులకు అవసరమైన ఉత్పత్తులు, ఐటీ, హై-టెక్, వ్యవసాయోత్పత్తులే కాక, స్థానిక రష్యా వస్తూత్పత్తి పరిశ్రమలు అనేక రంగాలలో సత్తా చాటుతున్నాయన్నారు.

"దిగుమతి ప్రత్యామ్నాయ పథకంలో ఇది మాకు ఎంతో ముఖ్యమైంది. తమంతట తామే మా మార్కెట్ల నుంచీ వైదొలిగిన పశ్చిమ దేశాల బ్రాండెడ్ ఉత్పత్తుల స్థానాన్ని కొత్తగా వస్తున్న రష్యా ఉత్పత్తులు భర్తీ చేస్తున్నాయి. వినియోగదారులు ఎక్కువగా వినియోగించే వస్తువుల ఉత్పత్తిలోనే కాక, ఐటీ, హై-టెక్ ఉత్పత్తుల తయారీలోనూ మా స్థానిక పరిశ్రమలు ముందున్నాయి " అని పుతిన్ వెల్లడించారు.

బ్రిక్స్ దేశాలు మరింత సహకారంతో చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధికి చేయూతనందించాలని, బ్రెజిల్ లో వచ్చే ఏడాది జరగబోయే శిఖరాగ్ర సదస్సులో సహకారానికి అనువైన కీలక రంగాలని సభ్య దేశాలు గుర్తించాలని పుతిన్ సూచించారు. బ్రిక్స్ తో రష్యా ఏర్పరుచుకుంటున్న పెట్టుబడుల వేదిక గురించి ప్రస్తావిస్తూ, ఈ సహకార వేదిక అన్ని దేశాలకీ లబ్ధి చేకూర్చగల సత్తా కలిగి ఉందన్నారు. అభివృద్ధి చెందుతున్న గ్లోబల్ సౌత్ దేశాల, తూర్పు దేశాల ఆర్థిక వ్యవస్థలను బలోపేతం చేసే దిశగా, ఈ భాగస్వామ్యం కీలక పాత్ర పోషిస్తుందన్నారు.

"కీలకమైన రంగాల్లో సహకారానికి సంబంధించిన తాజా పరిస్థితిని అంచనా వేయమని నా బ్రిక్స్ మిత్రుల్ని కోరుతున్నాను. వచ్చే సంవత్సరం బ్రిక్స్‌కు సారథ్యం వహించనున్న మా బ్రెజిల్ మిత్రులతోనూ ఈ అంశాన్ని చర్చిస్తాం" అని పుతిన్ వివరించారు.

# వాతావరణాన్ని ముందుగా సూచించే ప్రక్రియలో కచ్చితత్వానికి మెరుగులు

న్యూఢిల్లీ, డిసెంబర్ 6:భారీ వర్షాలు, పొగమంచు, వడగాడ్పులు, తీవ్ర చలిగాలులు, ఉరుములతోకూడిన గాలివాన వంటి తీవ్ర వాతావరణ సందర్భాల్ని ముందస్తుగా సరైన రీతిన అంచనా కట్టడంలో భారత వాతావరణ అధ్యయన విభాగం (ఐఎండీ) ఇటీవలి అయిదేళ్ళలో 40 శాతం నుంచి 50 శాతం మెరుగైన ఫలితాల్ని సాధించింది.

వాతావరణం పరంగా పరిశీలనలను, దానికి సంబంధించిన సూచనలను, నమూనాలుగా ఉపయోగించుకొనే సాధనాలను, ముందస్తు అంచనా వ్యవస్థలను మంత్రిత్వ శాఖ అదే పనిగా పెట్టుకొని ఎప్పటికప్పుడు మెరుగులు దిద్దుతోంది. తీవ్ర వాతావరణ స్థితిగతులను ముందుగానే సూచించడానికి ఐఎడీ అత్యధునాతన సాధనాలను, టెక్నాలజీలను ఉపయోగించుకొంటోంది. దీనిలో అత్యంత ఆధునిక, గతిశీల సంఖ్యాత్మక వాతావరణ సంబంధిత భావి సందేశాలను అందించే నమూనాలు, అంతరిక్షం నుంచి అత్యంత అధిక స్పష్టతతో కూడిన చిత్రాలు, కాలసూచికలు, బహుళ విధాలైన సమాచార సేకరణ పద్ధతులు, కృత్రిమ మేధ, మెషీన్ లెర్నింగ్ (ఏఐ,ఎంఎల్), డేటా సైన్స్‌లకు తోడు భూతల పరిశీలనలు, అప్పర్ ఎయిర్ అబ్జర్వేషన్లు, పురోగామి రిమోట్ సెన్సింగ్ నెట్‌వర్క్ ద్వారా వాస్తవ కాల ప్రాతిపదికన పర్యవేక్షణ, రాబోయే స్థితులను గురించిన సందేశాల్ని ఇవ్వడం.. వంటివన్నీ భాగంగా ఉన్నాయి. కామన్ అలర్ట్ ప్రోటోకాల్ (సీఏపీ), మొబైల్ అప్లికేషన్లు, వెబ్‌సైట్లు, ఏపీఐలు, ఇంకా ఇతర సామాజిక మాధ్యమ వేదికలను ఐఎండీ ఉపయోగించుకొని ప్రభావవంతమైన, దక్షత కలిగిన, నిర్ణీతకాల ముందస్తు హెచ్చరిక సేవల్ని అందిస్తోంది. సరికొత్త టెక్నాలజీలను అనుసరించడానికి, పని విధానాన్ని మెరుగుపర్చుకోవడానికి ఐఎండీ నిరంతరాయంగా కృషి చేస్తోంది.

ఈ సమాచారాన్ని కేంద్ర సైన్స్, టెక్నాలజీ, భూ విజ్ఞానశాస్త్రాల శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర హోదా) డాక్టర్ జితేంద్ర సింగ్ రాజ్యసభలో ఈ రోజు లిఖితపూర్వక సమాధానంలో అందించారు.

# ఫాస్ట్ ట్రాక్ కోర్టులు సహా సబార్డినేట్ కోర్టుల ఏర్పాటు

న్యూఢిల్లీ, డిసెంబర్ 6:వాటి విధి నిర్వహణ అంశాలు ఆయా హైకోర్టులతో సంప్రదింపుల ద్వారా రాష్ట్ర/ కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వాల పరిధిలోకి వస్తాయి. తమ అవసరాన్ని, వనరులను బట్టి రాష్ట్ర ప్రభుత్వాలు ఈ న్యాయ స్థానాలకు నిధులు కేటాయించాల్సి ఉంటుంది. హేయమైన నేరాలు, మహిళలు- పిల్లలు- వృద్ధులు- వికలాంగులు- ప్రాణాంతక వ్యాధుల బారిన పడిన వ్యక్తులు మొదలైన అంశాలకు సంబంధించిన సివిల్ కేసులు, 5 సంవత్సరాల కన్నా ఎక్కువగా అపరిష్కృతంగా ఉన్న ఆస్తి సంబంధిత కేసుల పరిష్కారం కోసం నిర్దిష్ట కేసుల విచారణ సత్వరం జరిగేలా 2015-2020 మధ్య కాలంలో 1800 ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని 14వ ఆర్థిక సంఘం సిఫార్సు చేసింది. పన్ను బదలాయింపు ద్వారా అందుబాటులోకి వచ్చిన, పెరిగిన ఆర్థిక వనరులను ఇందుకోసం వినియోగించుకోవాలని ఆర్థిక సంఘం రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది. 2015-16 ఆర్థిక సంవత్సరం నుంచి ఫాస్ట్ ట్రాక్ ఏర్పాటుకు నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వం కూడా రాష్ట్ర ప్రభుత్వాలు/ కేంద్రపాలిత ప్రాంతాలను కోరింది. ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వాలు/కేంద్రపాలిత ప్రాంతాలు ఈ ఏడాది అక్టోబరు 31 నాటికి 863 ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేశాయి. రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాల వారీగా ఏర్పాటు చేయాల్సిన, విధి నిర్వహణ ప్రారంభం కావాల్సిన ఫాస్ట్ ట్రాక్ కోర్టుల సంఖ్య వివరాలను కింది అనుబంధంలో చూడొచ్చు. లక్ష్యాన్ని సాధించడం కోసం ఎక్కువ సంఖ్యలో ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని 2015-16 నుంచి రాష్ట్ర/ కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వాలను కేంద్ర ప్రభుత్వం పదేపదే కోరుతోంది. ముఖ్యమంత్రులు, ప్రధాన న్యాయమూర్తుల సంయుక్త సదస్సులోని ఎజెండా అంశాల్లో కూడా మరిన్ని ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ఏర్పాటు ఒకటిగా ఉంది.

నేర న్యాయ (సవరణ) చట్టం-2018 అమలు కోసం, పోక్సో చట్టం కేసులను విచారించడం కోసం ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేయాలన్న సుప్రీంకోర్టు నిర్దేశాలకు అనుగుణంగా 2019 ఆగస్టులో ప్రభుత్వం కేంద్ర ప్రాయోజిత పథకాన్ని రూపొందించింది. అత్యాచారం, పోక్సో చట్టం సంబంధిత కేసుల సత్వర పరిష్కారం కోసం దేశవ్యాప్తంగా ప్రత్యేక పోక్సో కోర్టులు సహా ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక కోర్టుల (ఎఫ్ టీఎస్ సీ) ఏర్పాటు ఈ పథకం లక్ష్యం.

2019 అక్టోబరు 2 నుంచి అమలయ్యేలా.. మొదట ఒక సంవత్సర కాలానికి ఎఫ్ టీఎస్ సీ పథకాన్ని ప్రారంభించారు. అనంతరం 2019-20, 2020-21 రెండు ఆర్థిక సంవత్సరాలకు పొడిగించారు. మొత్తం వ్యయం రూ.767.25 కోట్లు కాగా, కేంద్ర వాటా రూ. 474 కోట్లు. 2021 ఆగస్టు 4న జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ పథకాన్ని మరో రెండు ఆర్థిక సంవత్సరాలకు (2021-22, 2022-23 ఆర్థిక సంవత్సరం) విస్తరిస్తూ, 2023 మార్చి 31 వరకు కొనసాగించడానికి ఆమోదం తెలిపారు. ఇందుకోసం మొత్తం వ్యయం రూ. 1572.86 కోట్లు. అందులో కేంద్ర వాటా రూ. 971.70 కోట్లు. ఈ పథకాన్ని కేంద్ర కేబినెట్ మరో మూడేళ్లు అంటే 2023 ఏప్రిల్ 1 నుంచి 2026 మార్చి 31 వరకూ పొడిగించింది. ఇందుకోసం మొత్తం వ్యయం రూ.1952.23 కోట్లు. ఇందులో కేంద్ర వాటా 1207.24 కోట్లు.

నిర్భయ నిధి నుంచి కేంద్ర వాటా చెల్లించాల్సి ఉంటుంది. ఈ పథకానికి సంబంధించి నిధుల వాటా సరళి 60:40 (కేంద్రం: రాష్ట్రం)గా ఉంది. ఇది ఈశాన్య రాష్ట్రాలు, 3 హిమాలయ రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో 90:10 గా ఉంటుంది. చట్టసభలు లేని కేంద్రపాలిత ప్రాంతాలకు 100% కేంద్ర నిధులను అందిస్తారు. హైకోర్టుల నుంచి అందిన సమాచారం ప్రకారం ఈ ఏడాది అక్టోబరు 31 నాటికి.. 30 రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాల్లో 408 ప్రత్యేక పోక్సో కోర్టులు సహా 750 ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఉన్నాయి. అక్టోబరు 31 నాటికి ఈ కోర్టులు 2,87,000కు పైగా కేసులను పరిష్కరించాయి.

న్యాయ శాఖ సహాయ (స్వతంత్ర హోదా) మంత్రి శ్రీ అర్జున్ రామ్ మేఘ్వాల్ రాజ్యసభలో ఇచ్చిన ఓ లిఖితపూర్వక సమాధానంలో ఈ సమాచారాన్ని అందించారు.

# విజయవాడలో డిసెంబరు 8 వరకు కృష్ణవేణి సంగీత నీరాజనం

## రెండో సంచిక సంగీతం, సంస్కృతి, పర్యాటక రంగాల సమ్మేళనం

న్యూఢిల్లీ, డిసెంబర్ 6:కృష్ణవేణి సంగీత నీరాజనం రెండో సంచికకు విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రం ఆడిటోరియం ప్రధాన వేదిక కానుంది. ఈ కార్యక్రమాన్ని 2024 డిసెంబరు 6 నుంచి 8 వరకు నిర్వహించనున్నారు. దీనిలో భాగంగా కర్ణాటక సంగీతం, సాంప్రదాయక నైపుణ్యాలు, వంటకాలు ఈ ఉత్సవంలో విశేష ఆకర్షణలుగా నిలవనున్నాయి. భారతదేశ సాంస్కృతిక వైభవాన్ని అపూర్వ రీతిన ప్రదర్శించనున్న ఈ ఉత్సవాన్ని కేంద్ర ప్రభుత్వ సాంస్కృతిక, జౌళి శాఖలతోపాటు ఆంధ్రప్రదేశ్ పర్యాటక విభాగం సహకారంతో- కేంద్ర ప్రభుత్వ పర్యాటక శాఖ ఏర్పాటు చేసింది.

ఈ సందర్భంగా అనేక మంది ఉన్నతాధి, కారులు పాలుపంచుకోనున్నారు. వారిలో కేంద్ర పెట్రోలియం, సహజవాయువు, పర్యాటక శాఖ సహాయ మంత్రి శ్రీ సురేశ్ గోపి ముఖ్య అతిథిగా హాజరై ఉత్సవాన్ని ప్రారంభిస్తారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కందుల దుర్గేష్ గౌరవ అతిథిగా రానున్నారు. ఈ ఉత్సవానికి హాజరయ్యే ప్రముఖుల్లో విజయవాడ పార్లమెంటు సభ్యుడు శ్రీ కేశినేని శివనాథ్, ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ కార్యదర్శి శ్రీ వినయ్ చంద్‌లు ఉంటారు. వేదికపై ఆసీనులయ్యే వారిలో విజయవాడ సెంట్రల్ శాసన సభ్యుడు శ్రీ బొండా ఉమామహేశ్వరరావు, ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ ఎన్. బాలాజి, ఏపీ స్టేట్ క్రియేటివిటీ అండ్ కల్చర్ కమిషన్ చైర్‌పర్సన్ శ్రీమతి పి. తేజస్వి, ఏపీ నాటక అకాడమి చైర్మన్ శ్రీ గుమ్మడి గోపాల కృష్ణ, పర్యాటక మంత్రిత్వ శాఖ సీనియర్ ఆర్థిక సలహాదారు శ్రీ జ్ఞాన్ భూషణ్‌లు ఉంటారు.

ఉత్సవ సంబరాల్లో భాగంగా జౌళి మంత్రిత్వ శాఖ ఒక ప్రత్యేక వారసత్వ ప్రధాన ప్రదర్శనను నిర్వహించనుంది. ఈ ప్రదర్శనలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు చెందిన మంగళగిరి కాటన్, ఉప్పాడ జమ్‌దానీ, ధర్మవరం పట్టు, పోచంపల్లి ఇక్కత్ వంటి ప్రసిద్ధిపొందిన చేనేత చీరెలు సహా జీఐ-గుర్తింపు కలిగిన ఉత్పాదనలు కొలువుదీరనున్నాయి. కొండపల్లి చెక్కబొమ్మలు, కలంకారీ చిత్రకళ, నర్సాపూర్ లేసులు, చెక్కతో చేసిన వంటింటి సామగ్రి, తోలుబొమ్మలు చూపరులకు ఈ ప్రాంతాల చేతివృత్తి కళాకారుల పనితనాన్ని గమనించే అవకాశాన్ని అందించనున్నాయి.

ఆంధ్ర ప్రదేశ్ వంటింటి సంప్రదాయాలను వివరించే ఒక ఆహార పదార్థాల స్టాల్‌ను తిరుపతిలోని ఇండియన్ కలినరీ ఇన్‌స్టిట్యూట్ ఈ ఉత్సవంలో ఏర్పాటుచేయనుంది. ఇక్కడ సందర్శకులు చక్కటి ప్రాంతీయ వంటకాలు రుచి చూడవచ్చు. అంతేకాకుండా, ఆంధ్రప్రదేశ్ టూరిజం ఒక ప్రత్యేక పెవిలియన్‌ను ఏర్పాటుచేసి, రాష్ట్రంలో పేరెన్నికగన్న పర్యాటక స్థలాల గురించి, చాలా మందికి తెలియని అపురూప ప్రదేశాల గురించి సమాచారాన్ని తెలియజేయనుంది.

కృష్ణవేణి సంగీత నీరాజనం ఒక ఉత్సవానికన్నా మించిన ఆకర్షణను కలిగి ఉంటుంది. ఇక్కడ సంగీతం, సంస్కృతి, పర్యాటక రంగాల పొందికైన సమ్మేళనాన్ని చూడవచ్చు. ఆంధ్ర ప్రదేశ్ సాంస్కృతిక, ఆధ్యాత్మిక సంపదను ప్రదర్శిస్తూ "సంగీత ప్రధాన పర్యటన"ను ప్రోత్సహించాలన్నదే ఈ ఉత్సవ ధ్యేయం. రాష్ట్రాన్ని ఒక ప్రముఖ ఆకర్షణ కేంద్రంగా నిలబెట్టాలని ఈ ఉత్సవాన్ని ఏర్పాటుచేస్తున్నారు.

మూడు రోజులపాటు జరిగే సాంస్కృతిక సంబరం ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేయనుంది. సంగీత ప్రియులు సాంస్కృతిక కళాభిమానులు, పర్యటకులు తప్పనిసరిగా పాలుపంచుకోవలసిన సందర్భం ఇది.

మన దేశ సాంస్కృతిక వారసత్వాన్ని అత్యంత వైభవంగా కళ్ళెదుట నిలిపే ఈ ఉత్సవాన్ని చూడడానికి తరలి రావలసిందిగా విజయవాడ నివాసులను, ఇతర సందర్శకులను, యాత్రికులను పర్యాటక శాఖ ఆహ్వానిస్తున్నది.

# డాక్టర్ నీరజ్ మిట్టల్, సెక్రటరీ (టెలికాం), 40 మంది సభ్యుల అంతర్జాతీయ సలహా సంఘంలో భారతదేశానికి ప్రాతినిధ్యం

న్యూఢిల్లీ, డిసెంబర్ 6:సబ్‌మెరైన్ టెలికమ్యూనికేషన్ కేబుల్స్ గ్లోబల్ కమ్యూనికేషన్‌కు వెన్నెముకగా ఉన్నాయి, దాదాపు 99% ఇంటర్నెట్ ట్రాఫిక్‌ను మోసుకెళ్తాయి మరియు వాణిజ్యం, ఆర్థికం, ప్రభుత్వ కార్యకలాపాలు, డిజిటల్ ఆరోగ్యం మరియు విద్య వంటి క్లిష్టమైన సేవలకు మద్దతు ఇస్తున్నాయి. అయితే, ఈ కేబుల్స్ దెబ్బతినే అవకాశం ఉంది, ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా 150-200 లోపాలు సంభవిస్తున్నాయి. ఫిషింగ్, యాంకరింగ్, సహజ ప్రమాదాలు మరియు పరికరాల వైఫల్యంతో సహా అనేక కారణాల వల్ల నష్టం జరుగుతుంది.

పెరుగుతున్న సవాళ్లను పరిష్కరించడానికి మరియు ఈ క్లిష్టమైన అవస్థాపన యొక్క నిరంతర స్థితిస్థాపకతను నిర్ధారించడానికి, ఇంటర్నేషనల్ టెలికమ్యూనికేషన్ యూనియన్ (ఐటియు) మరియు ఇంటర్నేషనల్ కేబుల్ ప్రొటెక్షన్ కమిటీ సంయుక్తంగా సబ్‌మెరైన్ కేబుల్ రెసిలెన్స్ కోసం ఇంటర్నేషనల్ అడ్వైజరీ బాడీని ప్రారంభించాయి. ప్రపంచ డిజిటల్ ఆర్థిక వ్యవస్థ పనితీరుకు అవసరమైన జలాంతర్గామి కేబుల్స్ యొక్క స్థితిస్థాపకతను బలోపేతం చేయడం ఈ చొరవ లక్ష్యం.

కొత్తగా ఏర్పాటైన అంతర్జాతీయ సలహా మండలి, కేబుల్‌కు స్థితిస్థాపకతను మెరుగుపరచడానికి, నష్టాన్ని తగ్గించడానికి మరియు ఈ కీలక వ్యవస్థల వేగవంతమైన మరమ్మత్తు మరియు విస్తరణను నిర్ధారించడానికి ప్రభుత్వాలు మరియు పరిశ్రమల అంతటా ఉత్తమ పద్ధతులను ప్రోత్సహించడానికి పని చేస్తుంది. పెరుగుతున్న ట్రాఫిక్, వృద్ధాప్య మౌలిక సదుపాయాలు మరియు జలాంతర్గామి కేబుల్‌లకు పెరుగుతున్న పర్యావరణ ముప్పులకు సంబంధించిన సవాళ్లను పరిష్కరించడానికి కూడా సలహా సంఘం వ్యూహాత్మక మార్గదర్శకత్వాన్ని అందిస్తుంది.

ప్రపంచవ్యాప్తంగా ఉన్న 40 మంది సభ్యులు-మంత్రులు, నియంత్రణ అధికారుల అధిపతులు మరియు టెలికమ్యూనికేషన్స్‌లో సీనియర్ నిపుణులతో సహా-బాడీ విభిన్న ప్రపంచ దృక్పథాన్ని ప్రతిబింబిస్తుంది. సభ్యులు అన్ని ప్రాంతాల నుండి వస్తారు, చిన్న ద్వీప దేశాలు మరియు పెద్ద ఆర్థిక వ్యవస్థల స్వరాలు ప్రాతినిధ్యం వహించేలా చూస్తారు. శరీరం యొక్క సామూహిక అనుభవం జలాంతర్గామి కేబుల్స్‌పై ఆధారపడి జీవిస్తున్న వారి అవసరా లను తీర్చడంలో సహాయపడుతుంది, అలాగే ఈ క్లిష్టమైన అవస్థాపనను అమలు చేయడానికి, నిర్వహిం చడానికి మరియు రక్షించడానికి బాధ్యత వహిస్తుంది.

అడ్వైజరీ బాడీకి హెచ్.ఈ. మంత్రి బోసున్ టిజానీ, నైజీరియా యొక్క కమ్యూనికేషన్స్, ఇన్నోవేషన్ మరియు డిజిటల్ ఎకానమీ మంత్రి మరియు పోర్చుగల్ నేషనల్ కమ్యూనికేషన్స్ అథారిటీ డైరెక్టర్ల బోర్డు చైర్ ప్రొఫెసర్. సాంద్రామాక్సి మియానో.

అంతర్జాతీయ విధానాలు, టెలికమ్యూనికేషన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మరియు స్థితిస్థాపకతను మెరుగుపరచడానికి ఉత్తమ పద్ధతులపై సంప్రదింపులు జరపడానికి సంస్థ సంవత్సరానికి కనీసం రెండుసార్లు సమావేశమవుతుంది. ప్రారంభ వర్చువల్ సమావేశం 12 డిసెంబర్ 2024న షెడ్యూల్ చేయబడింది, ఆ తర్వాత ఫిబ్రవరి 2025లో నైజీరియాలోని అబుజాలో సబ్‌మెరైన్ కేబుల్ రెసిలెన్స్ సమ్మిట్‌లో భౌతిక సమావేశం జరగనుంది.

# సిఆర్ఆర్ 4.5% నుండి 4 శాతానికి తగ్గింపు

## – రెపో రేటు యథాతథం!: ఆర్‌బిఐ

న్యూఢిల్లీ డిసెంబర్ 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: ఆర్థిక వ్యవస్థలో లిక్విడిటీని పెంచే ప్రయత్నంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) శుక్రవారం (డిసెంబర్ 6) నగదు నిల్వల నిష్పత్తి (సిఆర్ఆర్)ని 50 బేసిస్ పాయింట్లు (బిపిఎస్) 4.5% నుండి 4 శాతానికి తగ్గించింది. సిఆర్ఆర్ అనేది రిజర్వ్‌గా ఆర్‌బిఐ వద్ద లిక్విడ్ క్యాష్‌లో నిర్వహించడానికి అవసరమైన బ్యాంక్ మొత్తం డిపాజిట్ల శాతం.ఆర్ బిఐ ద్రవ్య విధాన కమిటీ(ఎంపిసి) శుక్రవారం ముంబైలో సమావేశం అయి కీలక పాలసీ రేటయిన రెపో రేటును 6.5 శాతం వద్ద యథాతథంగా ఉంచింది. ఎలాంటి మార్పు చేయలేదు. 22 నెలలకు పైగా రెపో రేటును మార్చలేదు. ఇది వరుసగా 11వ ద్రవ్య విధానం. గమనించాల్సిన విషయం ఏమిటంటే పాలసీ ప్యానెల్ 2025 ఆర్థిక సంవత్సరంలో జిడిపి వృద్ధి అంచనా రేటును 7.2 శాతం నుంచి 6.6 శాతానికి తగ్గించింది.ఇక రిటైల్ ద్రవ్యోల్బణం అంచనాను 4.5 శాతం నుంచి 4.8 శాతానికి పెంచింది.ఆరుగురు సభ్యుల ద్రవ్య విధాన కమిటీ(ఎంపిసి) ద్రవ్య విధానాన్ని 'తటస్థంగా' కొనసాగించాలని నిర్ణయించింది.

# బొగ్గు మంత్రిత్వ శాఖ 11వ రౌండ్ వాణిజ్య బొగ్గు గనుల వేలాన్ని ప్రారంభించింది




న్యూఢిల్లీ, డిసెంబర్ 6:కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి ఈరోజు న్యూఢిల్లీలో మొత్తం 27 బొగ్గు బ్లాకుల ఆఫర్‌తో 11వ రౌండ్ కమర్షియల్ కోల్ మైన్ వేలాన్ని ప్రారంభించారు.

ఈ 27 బొగ్గు బ్లాకులు జార్ఖండ్, ఒడిషా, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ మరియు అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాలలో విస్తరించి ఉన్నాయి మరియు 1 కోకింగ్ బొగ్గు గనితో సహా పూర్తిగా అన్వేషించబడిన మరియు పాక్షికంగా అన్వేషించబడిన గనులు రెండూ ఉన్నాయి.

10వ రౌండ్ వేలంలో విజయవంతమైన బిడ్డర్‌లతో మంత్రిత్వ శాఖ 9 ఒప్పందాలను కూడా అమలు చేసింది. ఈ గనుల కార్యకలాపాలు ప్రారంభించిన తర్వాత వార్షిక ఆదాయం రూ. ఈ బొగ్గు గనుల ఖఖీఅ ప్రకారం 1,446 కోట్లు లెక్కించబడ్డాయి మరియు సుమారు 19,000 మందికి ఉపాధిని కల్పిస్తుంది.

బొగ్గు రంగం శరవేగంగా వృద్ధి చెందడానికి మరియు దేశ ఇంధన అవసరాలను తీర్చడానికి బొగ్గు మంత్రిత్వ శాఖ అనేక సంస్కరణలను తీసుకుంది. 11వ రౌండ్‌కు కూడా, రక్షిత ప్రాంతాల పరిధిలోకి వచ్చే గనులు, వన్యప్రాణుల అభయారణ్యాలు, క్లిష్టమైన ఆవాసాలు, 40% కంటే ఎక్కువ అటవీ విస్తీర్ణం కలిగి ఉండటం, భారీగా నిర్మించిన ప్రాంతం మొదలైనవి మినహాయించబడ్డాయి. బొగ్గు గనుల ఆకర్షణను మెరుగుపరిచేందుకు దట్టమైన నివాసం, అధిక పచ్చదనం లేదా క్లిష్టమైన మౌలిక సదుపాయాలు ఉన్న కొన్ని బొగ్గు గనుల బ్లాక్ సరిహద్దులు సవరించబడ్డాయి.

సమావేశాన్ని ఉద్దేశించి, కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి, బొగ్గు భారతదేశం యొక్క ఇంధన ప్రకృతి దృశ్యానికి మూలస్తంభంగా నిలిచిందని, అది లేకుండా విద్యుత్ ఉత్పత్తి ఊహించలేమని నొక్కి చెప్పారు. ఇంధన భద్రతను సాధించడంలో, స్వావలంబనను పెంపొందించడంలో మరియు దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడంలో బొగ్గు బ్లాక్ వేలం యొక్క రూపాంతర ప్రభావాన్ని ఆయన హైలైట్ చేశారు. 11వ రౌండ్ వేలంలో ఉత్సాహంగా పాల్గొనాలని పరిశ్రమ ఆటగాళ్లను కోరుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఊహించిన విధంగా శక్తి-స్వతంత్ర ఆత్మనిర్భర్ భారత్ దృక్పథాన్ని సాకారం చేసేందుకు సమిష్టి సహకారం అందించాలని పిలుపునిచ్చారు.

దేశ ఇంధన డిమాండ్‌ను తీర్చేందుకు దేశీయంగా బొగ్గు ఉత్పత్తిని పెంచేందుకు ప్రభుత్వ అంకితభావాన్ని కేంద్ర మంత్రి శ్రీరెడ్డి పునరుద్ఘాటించారు. బొగ్గు వేలం మరియు మైనింగ్ కార్యకలాపాలు ఆర్థిక వృద్ధికి మించినవిగా ఉన్నాయని నొక్కిచెప్పిన మంత్రి స్థానిక సంఘాలను ఉద్ధరించడానికి ప్రభుత్వ నిబద్ధతను పునరుద్ఘాటించారు. వారు ఉపాధి అవకాశాలను సృష్టించడం, మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం మరియు బొగ్గు గనుల ప్రాంతాలలో విద్య మరియు ఆరోగ్య సంరక్షణను మెరుగుపరచడం ద్వారా కమ్యూనిటీలను బలోపేతం చేయడం కూడా లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ సంస్కరణలు ఇంధన భద్రతకు భరోసానిస్తూ సుస్థిర మైనింగ్ పద్ధతుల్లో భారత్‌ను ప్రపంచ అగ్రగామిగా నిలబెడుతుందని శ్రీరెడ్డి విశ్వాసం వ్యక్తం చేసింది.

# శివసేన పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు ఘననివాళి



హైదరాబాద్ డిసెంబర్ 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); );భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని సేవలను స్మరించుకుంటూ శివసేన పార్టీ ఆద్వర్యం లో ట్యాంక్ బండ్ దగ్గర అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో శివసేన ఉద్ధవ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ సుదర్శన్,గణేష్ రాష్ట్ర అధికార ప్రతినిధి ,బాలకృష్ణ రమేష్ అనిల్ కుమార్ గోపాల్ ప్రకేశ్ వినోద్ తదితరులు పాల్గొని ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి నివాళు లర్పించారు


ఆహ్వానము

"బండికల్లు వెంకటేశ్వర్లు ఫౌండేషన్"

విశాఖ సంస్కృతి మాసపత్రిక సౌజన్యంతో

నిర్వహించిన 8వ జాతీయ స్థాయి కథల పోటీ విజేతలకు బహుమతి ప్రదాన సభ

వేదిక :
కొరటాల సమావేశ మందిరం (CPM ఆఫీసు)
2/7 బ్రాడీపేట, గుంటూరు
తేది : ది.08-12-2024, ఆదివారం
ఉదయం 10:30 నుండి 11:00 సంగీత విభావరి, తదుపరి

సభా కార్యక్రమము

సభాధ్యక్షులు : శ్రీ చందు సాంబశివరావు, ప్రముఖ విద్యావేత్త, నాసాసైంటిస్ట్ (రి)
విశిష్ట అతిథి : శ్రీ దేగల ప్రభాకర్ గారు అధ్యక్షులు - APIDC
ఆత్మీయ అతిథులు : శ్రీ ఉగ్గిరాల సీతారామయ్య, ప్రముఖ తెలుగుదేశం నాయకులు
శ్రీ శిరేల సన్యాసిరావు, ఎడిటర్ : విశాఖ సంస్కృతి మాసపత్రిక
కథల విశ్లేషకులు : శ్రీ శిరంశెట్టి కాంతారావు, సీనియర్ కథా రచయిత, పాల్వంచ
ఆహ్వానించు వారు : శ్రీ బండికల్లు జమదగ్ని, GIC - A గ్రేడ్ సర్వేయర్
శ్రీ బండికల్లు శ్యామ్‌ప్రసాద్, KBSS గుంటూరు జిల్లా అధ్యక్షులు
వందన సమర్పణ : శ్రీమతి ఉగ్గిరాల రేణుక, టీచర్

కథల పోటీ విజేతలు

1. శ్రీమతి రోహిణి వంజారి, కోకాపేట, హైదరాబాదు
2. శ్రీమతి గంగవరపు సునీత, చిలకలూరిపేట
3. శ్రీమతి మద్దిరాల విజయ శ్రీముఖి, వీరపనేని గూడెం, కృష్ణా జిల్లా
4. శ్రీ పారుపల్లి అజయ్ కుమార్, పువ్వాడనగర్, ఖమ్మం
5. శ్రీ మొలకలపల్లి కోటేశ్వరరావు, పమిడిపాడు, బాపట్ల జిల్లా
6. శ్రీ ఆకెళ్ళ సూర్యనారాయణ మూర్తి, రామాంతపూర్, హైదరాబాదు

జీవనసాఫల్య పురస్కార గ్రహీత
శ్రీ చందు సాంబశివరావు
మాజీ నాసా శాస్త్రవేత్త, రాజకీయ విశ్లేషకులు

స్ఫూర్తి పురస్కార గ్రహీతలు

1. శ్రీమతి తాటికోల పద్మావతి, సీనియర్ కథారచయిత్రి, గుంటూరు
2. శ్రీమతి కోడే యామిని దేవి, ప్రముఖ కవయిత్రి, మర్లపాలెం, గన్నవరం మండలం
3. శ్రీ అచ్చుల సుబ్బారావు, సాహితీరంగ ప్రముఖులు, సంతగుడిపాడు
4. శ్రీ రాసంశెట్టి నరసింహారావు, సంచాలకులు, ఏ.పి.సార్వత్రిక విద్యాపీఠం
5. శ్రీ మిరియాల ప్రసాదరావు, కళలు, సేవారంగ ప్రముఖులు
6. శ్రీ డా॥ రవి, యం.యస్. ఆర్థోపెడీషియన్, విజయవాడ
7. శ్రీమతి దాసరి లక్ష్మీ దుర్గ, 16వ డివిజన్ కార్పొరేటర్
8. శ్రీమతి ఆయిశెట్టి కనకదుర్గా శ్రీనివాస్, 56వ డివిజన్ కార్పొరేటర్
9. శ్రీ నిశ్శంకరరావు రవికుమార్, గోల్డ్‌మెడలిస్ట్ - 2024 వరల్డ్ బాడీ బిల్డింగ్
10. శ్రీ డా॥ జెస్టిస్ వజ్రగిరి, ప్రముఖ చిత్రకారులు, వినుకొండ

